నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | డిసెంబర్ 12, 2023 | www.navatelangana.com

జీపీ ఎన్నికలకు రిజర్వేషన్ యధావిధిగా కొనసాగేనా ..?

- పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్ మారుతుందా.
- కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు చేస్తుందా
- సమాలోచనల్లో సర్పంచులు



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ జనరల్ రిజర్వేషన్లను కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు యధావిధిగా రిజర్వేషన్ కొనసాగుతుందని గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కొత్త ప్రభుత్వం కొలువు తీరటంతో రిజర్వేషన్ మారుస్తుందని అనే సంక్షిప్తంలో సర్పంచులు ఉన్నారు.2024 జనవరిలో సర్పంచుల పదవీకాలం ముయ్యనున్నది దీంతో సర్పంచులు యధావిధిగా ఉంటుందా కొనసాగుతుందా అని సమాజంలో ఉన్నారు.మహబూబ్‌నగర్ సర్పంచులు 468, నాగర్ కర్నూల్ లో 461 ,వనపర్తి 255, గద్వాల 255, నారాయణపేటలో 280 గ్రామపంచాయతీ భవనాలున్నాయి. దీనికి సర్పంచుల పదవి కాలంతో కొత్త ప్రభుత్వం రిజర్వేషన్ మారుస్తుందా లేదా యధావిధిగా కొనసాగుతుందనే సంక్షిప్తంలో సర్పంచులు జరుగుతుంది.

జాతీయకరాటే టోర్నీలో డ్రాగన్ షోటోకాన్ కు పతకాలు

- గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించిన ముగ్గురు విద్యార్థులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మక్తల్ పట్టణంలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే, కుంగ్- ఫూ చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు డ్రాగన్ కరాటే డూ మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు ఎస్ కే.మోసీన్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థు లను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానం లో అభినంధించారు. ఈ సందర్భంగా మోసిన్ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే టోర్నీ లో బ్రౌన్ బెల్ట్ విభాగంలో అఖిల్ రాథోడ్, బ్లూ బెల్ట్ విభాగంలో మనో వికాస్, వైట్ బెల్ట్ బాలికల విభాగంలో ఫలక్ గ్రాండ్ చాంపియన్ షిప్ లు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కుమితే లో అఖిల్ రాథోడ్, మనోవికాస్, విశ్వక్ సాయి, ఫలక్, రూహియా తబస్సుమ్ , గణేష్ బంగారు పతకాలు, స్నిగ్నిత శ్రీ, వర్షిని, నీహాల్, అర్.అఖిల్ రజత పతకాలు, శ్రీజన కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు.విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ డూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్,మోసిన్ అభినం దించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిలేష్, రమేష్ నాయక్, మధువీర్, రామచంద్ర, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి దర్గా ఉత్సవాలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం సమీపంలోని పిల్లలమర్రిలోగల హజ్రత్ సయ్యద్ కమాల్ హుస్సేని చిస్తీ, సయ్యద్ షా జమాల్ హుస్సేనీ చిస్తీ రహెమతుల్లా అలై 648వ దర్గా ఉత్సవాలు ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్నాయని దర్గా ముతవల్లి షా మహ్మద్ ఫజల్ ఖాన్ తెలిపారు. దర్గా ఆవరణలో ఉర్సు ఉత్సవాల పోస్టర్లను సోమవారం ఆలిండియా సున్ని ఉల్ మా మషాయక్ బోర్డు ప్రధాన కార్యదర్శి మోహ సీన్ పాష ఖాద్రీ, మౌలానా నాసిర్ మజహరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బ్రహ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముతవల్లీ మాట్లడుతూ దర్గా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 16న సాయంత్రం గుసుల్ షరీఫ్ (జలాభిషేకం) ఉంటుందని తెలిపారు. 17న ఉదయం 12 గంటలకు: గంథోత్సవాన్ని ముతవల్లి ఇంటి వద్ద నుంచి ఊరేగింపుగా రామయ్యబౌలీ, అశోక్టాకీస్ చౌరస్తా, తిమ్మసానిపల్లి గేట్, దొడ్డలోనిపల్లి మీదుగా దర్గాకు తీసుకువెళతామని అన్నారు. అనంతరం సాయంత్రం దర్గా వద్ద చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రాతేహాలు చేస్తామని అన్నారు. 18వ తేదీన దర్గా ఉత్సవాల ముగింపు సందర్భంగా దీపారాధన (చిరాగే) వేడుకలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, మతపెద్దలు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆష్వాక్, ఖాజా ఖాన్, ఎండి.జహంగీర్, ఆయూబ్ పాష, ఎండి. యాసిర్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నూతన శాసనసభ్యులుగా ఘన విజయం సాధించి ఎన్నికైన గౌరవ యేన్నం శ్రీనివాసరెడ్డిని ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ లో నెలకొన్న సమస్యలకు మీ వంతు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యల పట్ల ఎల్లవేళలా సహకరించడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రధానంగా గురుకుల పాఠశాలలో సొంత భావనలు లేవని వాటిని మంజూరు చేసే విధంగా కృషి చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు డి. రాము, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, రమేష్, రాజశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామానికి చెందిన చాకలి అనంతమ్మ(75) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపిన చాకలి అనంతమ్మ(75) అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, సత్యనారాయణ, వంశీక్రిష్ణ గౌడ్, హిరకారి మహేష్, శివలింగం, రవికుమార్, రాంచంద్రయ్య యువసేన సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో విజయోత్సవాలు

- ఓటమిపై సమీక్షలో బీఆర్ఎస్
- 12 స్థానాలలో ఎమ్మెల్యేలను తిరస్కరించిన ఓటర్లు
- మొహం చాటేసిన బీఆర్ఎస్ నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవంబర్ 30న తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరిగాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు అయింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజక వర్గాలకు గాను 12 స్థానాలలో కాంగ్రెస్ విజయభేరి మోగించింది. ఫలితాలు వచ్చి వారం రోజులు అయినా ఇంకా కాంగ్రెస్ విజయోత్సవాలు ముగియలేరు. హైదరాబాదు నుంచి మహబూబ్‌నగర్ కల్వకుర్తికి వచ్చే రహదారులలో తొలిసారి నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలు రాకతో సందడిగా మారింది. భారీ ర్యాలీ కాన్వాయ్ రాకతో గ్రామాలు పట్టణాలు జన సందడిగా మారాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఓటమికి గల కారణాలను సమీక్షించు కుంటు న్నారు. ముఖ్యంగా ఎవరెవరు పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారు ఆరాది స్తున్నారు. సామాజిక వర్గాల వారిగా ఎవరు ఎటువైపు పోయారో అంచనా వేసే కాయ కల్ప చికిత్స చేస్తున్నారు. అధికార బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నామినేటెడ్ పదవులను రాజీనామాలను చేస్తున్నారు. ముఖ్యంగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మిషన్ భగీరథ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్రంథాలయ చైర్మన్ మార్కెట్ చైర్మన్ లు సైతం రాజనామాలు చేస్తున్నారు. వీరి స్థానంలో అధికార కాంగ్రెస్ నాయకులను పెట్టాలనే ఆలోచనలో ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం బీఆర్ఎస్ హయాంలో నామినేటెడ్ పదవుల్లో కొనసాగిన వారి పదవులను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 3నెలల క్రితం కల్వకుర్తి నియోజకవర్గనికి చెందిన గోలి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ఆహార కార్పొరేషన్ చైర్మన్‌గా, ఉప్పల వెంకటేష్ ను మిషన్ భగీరథ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మారినందున వారి నామినేటెడ్ పదవులకు గండం ఏర్పడింది. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ నియమిస్తూ ఆగస్టు 28న పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో 3నెలలుగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఉంటున్న శ్రీనివాస్ రెడ్డికి పదవి గండం తప్పేలలేదు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రాష్ట్ర మిషన్ భగీరథ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా తలకొండపల్లి మండలానికి చెందిన జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ను నియమిస్తూ అక్టోబర్ 5న ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ బలోపేతంకై ఆగష్టు 18న ఉప్పల వెంకటేష్ ను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తామనే హామీ మేరకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ గా నియమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవడంతో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ పదవి పోవడంతో ఆయన అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇంకా గ్రంథాలయ చైర్మన్ మార్కెట్ చైర్మన్‌లను సైతం దించే యోచనలో ఉన్నారు.



వేలాది మందితో ఊరేగింపులు గజమాలల తో సత్కరింపులు భాజా భాజంత్రీలు టపాకాయలతో సంబరాలు పట్టణాలు గ్రామాలు సైతం దద్దరిల్లుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యేలుగా గెలిచి పాలనపై దృష్టి పెట్టారు. ఓడిన ఎమ్మెల్యేలు నియోజకవర్గం వదిలి హైదరాబాద్ చేరుకున్నారు. కొందరైతే అమెరికా జర్మనీ వంటి దేశాలకు వెళ్లారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడు పెంచింది. నామినేటెడ్ పదవులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. మరో నెల రోజుల్లో మొదలయ్యే గ్రామపంచాయతీ ఎన్నికలకు సైతం క్యాడర్ ను సిద్ధం చేస్తున్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత ప్రజాప్రతినిధుల, అధికారులపై ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం మహబూబ్ నగర్ రూరల్ మండలం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే రాబోవు తరానికి నష్టం చేసిన వాళ్ళం అవుతాం అని ఆయన చెప్పారు. ఇంచు భూమి ప్రభుత్వానిది ఎవరైనా ఆక్రమ ణలు చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు మండలంలోని సర్పంచ్ లు, అధికారులు ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.సర్వసభ్య సమావేశం లో అధికారులు సమర్పించిన ప్రగతి నివేదిక లను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గారు , విద్యాశాఖ సమర్పించిన నివేదిక సందర్భంగా పలు సూచనలు సలహాలు చేసి, మండలంలోని ఉన్నత పాఠశాలల సంఖ్య ను, మరియు బాలికలకు ప్రత్యేకంగా కావాల్సిన టాయిలెట్ల అలాగే తాగునీటి సౌకర్యం గురించి అదనపు గదుల అవసరం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే విద్యాశాఖ కు సంబంధించిన అన్ని రకాల వివరాలు, మరియు మౌళిక సదుపాయాలు, అవసరాలను పూర్తి నివేదిక ఇవ్వాలని, ప్రత్యేకంగా బాలికలకు టాయిలెట్లు మరియు తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవల్సిన బాధ్యత మన అందరిది అని ఈ ప్రభుత్వం లక్ష్యం విద్య వైద్యం అని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకొందాం అని ఆయన అన్నారు. ఇక నా దృష్టిలో ఇక పార్టీలు ఉండవు, ఎన్నికల వరకే పార్టీలు పరిమితం, ఇకనుంచి పార్టీలను పక్కకు పెట్టి, ప్రజలు ఇచ్చిన పదవి వారి అభ్యున్నతికి పనిచేయాలని ఆయన సూచించారు. వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంక్షేమం అనేది పేదవారికి ముంగిట్లోకి రావాలని ఆయన కోరారు.విబేధాలు, విరోధాలు మరిచిపోదాం ప్రజలకు అవసరాలు తీర్చాలని ఆయన ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు సూచించారు. ఇకనైనా సిస్టం ను మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు అందరం బాధ్యులమే అని, మంచి సంకల్పం తో ముందుకు పోదాం అని, ప్రజలచేత ఎన్నుకున్న వారిమి కాబట్టి వారికి సేవచేసుకోవాలని ఆయన చెప్పారు.రేషన్ కార్డుల డిమాండ్ ప్రజల నుంచి అధికంగా ఉంది అని పలువురు సర్పంచులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొని వచ్చారు. గ్రామం లో తీర్మానం చేయాలని, ప్రభుత్వానికి ఆ తీర్మానం కాపీని అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుభాశ్రీ, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ,ఎంపిడిఓ గోవింద రెడ్డి , ఉపాధ్యక్షురాలు అనిత , జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ రాజేశ్వర్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ శాఖ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, రైతు బంధు చైర్మన్ శ్రీ దేవేందర్ రెడ్డి, ఎంపిటిసి లు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మహమ్మదాబాద్

సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సమస్యలు లేకుండా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ మహమ్మదాబాద్ మండల ఇంచార్జ్ శ్రీనాథ్,మధు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సంక్షేమ గృహాలను,పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు.,సరిపడు బాత్రూంలు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని తెలిపారు. నాసిరకం భోజనంతో సరిపెడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు వారు తెలిపారు. మెనూ కాస్మెటిక్ ఛార్జీలు టైం ప్రకారం రావడం లేదన్నారు. ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థపై నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థుల అభ్యున్నతి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో మెనూ పాటించని హాస్టల్ వార్డెన్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

షోరూం యజమానులు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

మలబార్ గోల్డ్ , డైమండ్స్ మొదటి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్ నగర్

వేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబ్నగర్ పట్టణంలో కొత్తగా వస్తున్న వివిధ షోరూం యజమానులు స్థానికులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లాబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం మొదటి వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పట్టణంలో వస్తున్న షోరూం యజమానులు అందరూ ఎక్కువ శాతం స్థానికులకు ఉపాధి అవకాశాలు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినియోగదారులకు మంచి సర్వీస్ ఇచ్చి షోరూం యజమానులు లాభాలు ఆడించాలని తెలిపారు. షోరూం ఇన్చార్జి మాట్లాడుతూ దేశంలోని అతిపెద్ద బంగారు మరియు వజ్రాల రిటైల్ ఆభరణాలలో ఒకటైన మలబార్ గోల్డ్ , డైమండ్స్ మహబూబ్‌నగర్ శాఖ, స్టోర్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 10 నుండి 20 డిసెంబర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛత మరియు నాణ్యత యొక్క ఉన్నత ప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ సాంప్రదాయ మరియు సమకాలీన అభిరుచులకు అనుగుణంగా బంగారం, వజ్రం, వెండి, ప్లాటినం మరియు విలువైన రత్నాలలో విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తోంది. వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్, ఫెయిర్ ప్రైసెస్ మరియు 10 మలబార్ ప్రామిసెస్ వంటి కస్టమర్-సెంట్రిక్ ఇనిషియేటివ్‌లు డబ్బుకు విలువను మరియు అద్భుతమైన విక్రయానంతర సేవలను అందించడం ద్వారా బ్రాండ్‌ను నగరంలో ప్రజాదరణ పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.





శాంతి భద్రతల రక్షణలో పోలీస్‌శాఖ : ఎస్పీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించారు.బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా వారికి సూచించారు.బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కావలి యాదయ్య కూతురు శిరీష వివాహానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, గ్రామ కో ఆప్షన్నారాయణ గౌడ్, బాల్ చెన్నయ్య, కావలి సత్తయ్య శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, పట్టాభి రామయ్య కావలి కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు బౌద్ధదమ్మ దీపావళి కార్యక్రమం

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో బౌద్ధదమ్మ దీపావళి కార్యక్రమం ఉంటుందని బుద్ధ ఆరామ నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షులు ఫతేపురం బాలకృష్ణయ్య బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు పాల్గొని ఈ దీపారాధన కార్యక్రమం చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమానికి బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా మేధావులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మొక్కలను సంరక్షించాలి

నవ తెలంగాణ- వీపనగండ్ల

హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో కథలప్ప అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామపంచాయతీ సందర్శించారు. అనంతరం బండు ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా భీమా కాల్వ వెంబడి నాటిన పండ్ల మొక్కలను పరిశీలన చేశారు. మొక్కల చుట్టూ కలుపు తొలగించి మొక్క చెట్టు ఫినిషింగ్ చేయించారు. నాటిన మొక్కలను ఎండిపోకుండా సంరక్షించాలని నిర్వాహకులకు సూచించారు. మొక్కలు ఎండినట్లయితే శాఖ కాపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కురుమయ్య, ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్యేను కలిసిన వర్తక సంఘ నాయకులు

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణానికి చెందిన వర్తక సంఘం వివిధ వర్తక వ్యాపారస్తులు సోమవారం మక్తల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో వ్యాపార సంఘ నాయకులు యాదగిరి, కిషోర్, రాజశేఖర్, సీపీఐ నాయకులు నరసింహ శెట్టి ,శివరాజ్, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



సంస్థానాధీశులను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు సంస్థానాధీశులు శ్రీ రాజా శ్రీరాంభూపాల్‌ని సోమవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ కల్లుగీత రాష్ట్ర చైర్మన్ కేశ నాగరాజు గౌడ్, మక్తల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు,వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, మక్తల్ మండల అధ్యక్షుడు రవి ,మక్తల్ టౌన్ అధ్యక్షుడు గోవర్ధన్ ,అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెఘా రెడ్డికి ఘనంగా స్వాగతం



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మెఘా రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచి ప్రమాణ స్వీకారం అనంతరం వనపర్తి నియోజకవర్గం వస్తున్న సందర్భంగా సోమవారం ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నాగవరం నుంచి మెగా రెడ్డి బుల్లెట్ పై వనపర్తికి చేరుకున్నారు .అక్కడి నుంచి ఆయన కాంగ్రెస్ నాయకులతో కలసి వివేకానంద చౌరస్తా బస్ డిపో రోడ్డు రాజీవ్ చౌక్ ఇందిరాపార్క్ కమాన్ చౌరస్తా గాంధీ కొరకు బైక్ ర్యాలీ కొనసాగించారు. ర్యాలీ అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు లు చీర్ల చందర్



మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి ర్యాలీని దిగ్విజ యం చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేర ు పేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ లకు టీఎస్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసే అవకాశాన్ని ఆయన సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆయన జండా ఊపి ప్రారంభించారు .ఆయన వెంట ఎంపీపీ కిచ్చారెడ్డి రంగాపురం రామచంద్ర రెడ్డి ఆయన వెంట బస్సులో ప్రయాణించారు.

ఏబీడీ ఆల్కహాల్ కంపెనీపై ఐటి దాడులు



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం రంగాపురం ఏబీడి(అలైడ్ బ్లెండర్స్ డిస్ట్రాయిడ్) లిక్కర్ కంపెనీ పై ఐటి దాడులు సోమవారం జరిగాయి. ఇటీవల దేశంలో కలకలం సృష్టించిన ఒడిసా లోని మద్యం డిస్టలరీ యజమాని, కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు ఇంట్లో భారీ ఎత్తున డబ్బులు లభ్యమైన నేపథ్యంలో..దేశ వ్యాప్తంగా ఐటీ దాడులకు ఉపక్రమించింది.ఈ క్రమంలో లోనే ప్రస్తుతం ఇక్కడ సోదాలు జరుగుతున్నాయి. 5 వాహనాల్లో వచ్చిన 17 మంది అధికారులు కంప్యూటర్లలోని సమాచారాన్ని, రికార్డులను పరిశీలిస్తున్నారు. కంపెనీ పరిసరాల్లో కి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. కేంద్ర బలగాల పహారాలో సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మెగా రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి శాసనసభ్యులుగా గెలిచి ప్రమాణ స్వీకార అనంతరం వనపర్తికి వచ్చినటువంటి తోడి మెగా రెడ్డికి తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా సోమవారం తిరుమల హిల్స్‌లో ఆయనను కలిసి ఆయనకు పూల బుకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం ఖాదర్ పాష మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అత్యంత భారీ మెజారిటీ తో గెలిపించారని వారికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలను అందే విధంగా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఉచిత బస్సు ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. అదేవిధంగా ఎంతోమంది బీదలకు వైద్య పరంగా 10 లక్షలకు పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలను నిలబెట్టిన బిడ్డలుగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం టి షఫీ అధ్యక్షులు రఘు నాయుడు ,టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారావు నాయక్ ,మండల అధ్యక్షులు పికిలి బాలయ్య రాజేష్ కుమార్, శెట్టి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో సోమవారం సింగిల్ విండో సిబ్బంది సహకారంతో స్థానిక సర్పంచ్ వన్నోజుల సత్యం, ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరిని పండించిన రైతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ ఉపసర్పంచ్ వడ్డెమోని శ్రీనువాసులు, సిపిఐ మండల కార్యదర్శి బొల్లెదుల శ్రీను,ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి, వార్డు మెంబర్లు బొల్లె విష్ణు, బొల్లె శోభవెంకటేష్, పుట్ట బక్కయ్య, గడ్డిగోపుల బాలస్వామి, సువర్ణ వెంకటస్వామి, మషమ్మ సుమిత్ర కురుమయ్య, గ్రామ అధ్యక్షులు మిద్దె చంద్రయ్య, స్కూల్ చైర్మన్ రవీందర్ రెడ్డి,యాదగిరి, కేశంపేట దేవేందర్, ఎల్లాస్వామి, గడ్డం వెంకటస్వామి, వడ్డెమోని శ్రీను, పిల్లి మంత్రాలి,పిల్లి శ్రీరాములు,బాగి బాలరాజు, బొల్లె రమేష్, పిల్లి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి ని కలిసిన కల్వరాల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపొంది రాష్ట్ర ఎక్సైంజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.సందర్భంగా హైదరాబాదులో మంత్రి నివాసంలో కల్వరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, అఖిల్, సింగిల్ విండో డైరెక్టర్ పెంటయ్య మాజీ ఉపసర్పంచ్ బాల వెంకటయ్య నాయకులు బాలస్వామి, వడ్డే ఆంజనేయులు, వడ్డే నరసింహ, స్వాములు ,ఎల్ల స్వామి, నరసింహ ,రాముడు లు మంత్రి జూపల్లిని శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

• వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టి వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి అధికారులకు ఆదేశించారు. వనపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎంపికైన తర్వాత సోమవారం నాడు మొట్టమొదటిసారిగా స్థానిక ఐడీఓసి ప్రజావాణి హాలులో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలిసారిగా వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు మెఘా రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగినటువంటి ఎన్నికలలో పక్షపాతం లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించారని అందుకుగాను ఆయన జిల్లా యంత్రాగాన్ని అధికారులను ప్రశంసించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచెయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు



గ్యారెంటీలలో ఈనెల తొమ్మిదిన రెండు గ్యారంటీలను మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి రాజు ఆరోగ్యశ్రీ వైద్య సహాయాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. రెండు మూడు రోజులలో వనపర్తి జిల్లాలో ఆయా శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తానన్నారు. గత పది సంవత్సరాలలో ఆయా స్కీములవారీగా మంజూరు అయినటువంటి నిధులు వాటి ఖర్చు పూర్తి చేసిన పనులు తదితర పూర్తి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ మునిసిపాలిటీ వ్యవసాయ అనుబంధ శాఖలు తదితర అన్ని శాఖలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా ఆయా శాఖల అధికారులు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక శాసనసభ్యులతో కలిసి శాఖల వారీగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని శాఖల వారీగా నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలి

అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలి అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుండి మొత్తం ఆరు ఫిర్యాదులు రావడం జరిగిందని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమం నారాయణపేట జిల్లా ఎస్పీ వనపర్తి జిల్లా ఇంచార్జ్ ఎస్పి యోగేష్ గౌతమ్ ఆదేశానుసారం నిర్వహించామన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చినటువంటి ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెండు భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు రెండు భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులు, రెండు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయన్నారు.

శాఖల వారీగా పెండింగ్ పనులను పూర్తి చేయాలి: కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి రూరల్

సోమవారం నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు ఫిర్యాదుదారుల ఫిర్యాదులను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కృషిచేసిన అధికారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శాఖల వారీగా తమ తమ శాఖల పరిధిలో ఉన్న అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని తిరిగి పంచాయతీ రాజ్ పార్లమెంటు ఎన్నికల్లో వచ్చేవరకు ఆయా శాఖల్లో పెండింగ్లో ఉన్నటువంటి పనులన్నీ పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రజావాణి దరఖాస్తులు ఉంటే వాటిని కోర్టు కేసులు బడ్జెట్ కు సంబంధించిన పనులు పరిష్కరించాలని ఆయన సూచించారు,

శాఖలో నిర్వహిస్తున్న ఫైలు రిజిస్టర్లు ఇంకా కొత్తగా ఏమైనా రిజిస్టర్లు పెట్టాల్సిన వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు శాఖ పరమైన పనుల్లో పునరా అంకితం కావాలని అదే సమయంలో పని నైపుణ్యత పెంచుకునే ప్రయత్నం చేయాలని ఆయన తెలియజేశారు సోమవారం జరిగినటువంటి ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు

ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ- పెబ్బేరు

ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థానిక సంస్థల నోటిఫికేషన్ దృష్ట్యా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో (సర్పంచ్) (ఎంపీటీసీ) స్థానాలకు (ఎస్సీ మాదిగ) (ఎస్టీ)రిజర్వేషన్ కల్పించలేదని అ గ్రామానికి చెందిన రాముడు విష్ణు తెలిపారు. సోమవారం రిజర్వేషన్లకు సంబంధించిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందించినట్లు వారు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ఓటు వేసే హక్కు ఉన్నట్లుగా అన్ని అర్హతలు ఉండి ఎన్నికల్లో పోటీ చేయాలనే హక్కు కూడా ఉంది. మాకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనే కాంక్ష ఉన్నది. అది కాకుండా మా యొక్క కులానికి చెందిన ఓటర్లు గ్రామంలో పెద్దమొత్తంలో ఉన్న (బీసీ జనరల్. ఓసీ జనరల్. బీసీ మహిళ. జనరల్ మహిళ)తదితర రిజర్వేషన్లు వచ్చాయి కానీ ఎస్సీ రిజర్వేషన్ ఎస్టీ రిజర్వేషన్ రాలేదు. మీరే ఎలాగైనా మా యొక్క గ్రామ జనాభాను. రిజర్వేషన్ల వారిగా ఓటర్ల జాబితాను పరిశీలించి రాబోవు



స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశం కల్పించేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. కార్యక్రమంలో పోలేల రాముడు. బొల్లి విష్ణు , గంధం రామ్ చందర్. గంధం సాయిప్రసాద్. బొల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ బృందాల పరిశీలనపై విచారణ

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో పది రోజుల పాటు 12 సామాజిక తనిఖీ బృందాలు ఎస్ఆర్ఆజీఎస్ పనుల వివరాలను గ్రామ సభల ద్వారా చేసిన తనిఖీ చేశారు. వివరాలను సోమవారం మండల సమావేశంలో అధికారులకు సామాజిక తనిఖీ కార్యకర్తలు వివరిం చారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల పరిధిలో 13వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక ద్వారా జాతీయ ఉపాది హామీ పథకం ద్వారా 2022, ఏప్రిల్ 1 నుంచి 2023, మార్చి 31 వరకు రూ.2.84 కోట్ల నిధులను ఖర్చు చేసినుట్ల గుర్తించినట్లు పేర్కొన్నారు. మొత్తం ఖర్చులో కూలీలకు రూ.2.67 కోట్లు వేతనాలుగా, సామాగ్రి కొనుగోలుకు రూ.16.63 లక్షలు ఖర్చు చేసినట్లుగా వివరాలను సేకరించినట్లు ఉన్నతాధికారులకు వివరించారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన తనిఖీల్లో చెల్లించిన బిల్లులకు, చేసిన పనులకు సారుప్యత లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆడిషనల్ డీఆర్డీఓ రాజేశ్వరి మాట్లాడుతూ పనుల వివరాల్లో లోపాలు ఉన్నట్లుగా గుర్తించిన సంబంధిత శాఖ అదికారులు పూర్తి సమాచారం ఇవ్వడంతో పాటు వివరణ ఇవ్వాలని ఆదేశించారు.



కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ కృష్ణయ్య, అంబుడ్స్ మెన్ అధికారి జంగయ్య, ఎస్ఆర్పీ కొండల్, డీఆర్పీలు దశరథం, శ్రీను, తిరుపతయ్య, జైహింద్, వీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Gopigari Sujatha w/o Gopigari Kukkanna, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 12-12-2023 నుండి 18-12-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

H.No.2-94 in a plot with plot area 114.88 Sq.yards,with in shed roof plinth area 132.25 sq.feet with Assessment no.1252100203 in sy.no.359 situated ay Chelimilla limits,Pebbar town Municipality Wanaparthy dist.,**bounded by:**
East:plot of G.Ramulu s/o Sawaraiah.
West:PJP D19 canal banking.
North:12 feet wide road
South:plot of hotel Ramulu.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

IN THE COURT OF THE HONOURABLE PRL.SENIOR CIVIL JUDGE;AT;WANAPARTHY.
O.S.No.138 of 2014

Between:
ముష్టి పెద్ద కృష్ణయ్య మరియు ఇతరులు...
....వాది
మరియు
ముష్టి నారాయణ మరియు ఇతరులు...
...ప్రతివాదులు

కోర్టు వారి నోటీస్

To,
సత్యనారాయణ తండ్రి వెంకటయ్య,గ్రామము వై-శాఖాపూర్ గ్రామము,పెబ్బేరు మండల ము.

ఇందుమూలంగా పై వ్యక్తి కి తెలియజేయటం ఏమనగా,మీపై పైనా ఉన్నా కోర్టులో బాగపరిష్కారము దావ వేసిఉన్నారు.ఇట్టి దావాలో మీరు ప్రతివాదిగా చేర్చదానిక కోర్టు వారు అనుమతి యిచ్చినారు మరియు తమరికి కోర్టు నుండి చాలా సార్లు నోటీస్ పంపి ఉన్నాము. కానీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా వాటిని తిరస్కరిస్తున్నారు.కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీచేయడము జరిగినది.పై దావా తేదీ 15-12-2023నాడు వాయిదా వేయబడి ఉన్నది.కావున పై తేదీ రోజున ఉదయం 10-30 నిమిషములకు పైన తెలిపిన కోర్టులో మీరుగాని మీ అనుమతి పొదిన వ్యక్తిగాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలసి ఉన్నది.లేనిపక్షంలో దావాను నీకు వ్యతిరేకముగా నిర్ణయించబడుతుంది

// కోర్టు వారి ఉత్తరువులతో//
రాఘుల హేమవర్దన్ రెడ్డి.
టి.మల్లేశ్వరా చారి.
న్యాయవాదులు.
వనపర్తి.
సెల్.6300539549.

NAVABHARATHI COLLEGE OF EDUCATION
(Approved by N.C.T.E.-New Delhi and Affiliated to Palamuru University- Mahabubnagar)
VIDYANAGAR COLONY,PEBBAIR -509 104,WANAPARTHY -DISTRICT,TELANGANA STATE.

B.Ed. ADMISSIONS NOTIFICATION FOR 2023-2024.

UNDER MANAGEMENT QUOTA SEATS ARE AVAILABLE
(Category 'B' Seats-25%)

FOR ALL METHODOLOGIES:
1) MATHEMATICS 2) PHYSICAL SCIENCE 3) BIOLOGICAL SCIENCE 4) SOCIAL STUDIES 5) ENGLISH 6) TELUGU.

ELIGIBILITY:
1) TS Ed.CET -2023 Qualified with Rank or Without TS Ed.CET -2023.
2) Candidates should have secured 50% of marks either in the Bachelor's Degree I.e.,B.A./B.Sc./B.Com/B.Sc.(Home Science)/BCA/BBM,B.A.(Oriental Languages),BBA,Engineering or in the Master's Degree or any other qualifications equivalent thereto.
3) However ,the candidates belonging to reserved categories Viz.,SC/ST/BC and other reserved categories should have secured 40% in the qualifying examinations.

-Correspondent.

Contact:9440835139.

3
నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
మంగళవారం డిసెంబర్ 12, 2023 www.navatelangana.com

ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు వరం లాంటిది :ఎమ్మెల్యే



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలందరికీ వరం లాంటిదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచే కార్యక్రమాన్ని సోమవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యత డాక్టర్లదేనని అన్నారు. రాత్రి వేళలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్యశ్రీ పథకం వల్ల ఎక్కడైనా 10 లక్షల రూపాయలతో వైద్య సేవలు అందే అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో మాదిరి కాకుండా ఇకపై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సత్యం, డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద, నాయకులు సంజీవ్ యాదవ్, అశోక్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాంత్రిక పూజలతో అమాయకులకు ఏరా

- హైదరాబాదులో జరిగిన హత్యలో కదులుతున్న డొంక !
- రెండు సంవత్సరాల క్రితం 4 హత్యలు
- తాంత్రికుడే ప్రధాన సూత్రధారి అనే అనుమానం.
- పోలీసు అదుపులో సత్యం యాదవ్ నిందితుడు !



నవతెలంగాణ- కంద నూలు

తాంత్రిక పూజల తో నవ్వించి పలు హత్యలు చేసిన తాంత్రికని వ్యవహారం సంచలనం సృష్టించింది నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తాంత్రిక పూజలతో ఒక వ్యక్తి ప్రజల అమాయ కత్వాన్ని అవసరాలను ఆసరాగా తీసుకొని సంఘం లో పెద్దమనిషిగా చలామణి అయ్యాడు రాజకీయ నాయకులతో పరిచయాలు పెంచుకొని ఓ పార్టీలో నాయకుడిగా మారాడు ఇక తనకు ఎదురు ఉండ దని భావించాడు. హైదరాబాదులో జరిగిన ఒక హత్యలో ఇతడి ప్రమేయం ఉందని గుర్తించి పోలీసులు ఈ దర్యాప్తు చేపట్టగా ఈ కార్యక్రమం లోని నాగర్ కర్నూల్ జిల్లాలోనే కాకుండా హైదరా బాదు పలు రాష్ట్రాల్లో పలు దురాగతాలకు పాల్పడి నట్లు వారి దృష్టికి వచ్చింది ఇతడు చేసిన దూరంగా తాళాలు కొన్నిటిని ఇప్పటికే గుర్తించినట్లు సమా చారం తాంత్రికుడు వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో 2020 ఆగస్టు 14 గుప్త నిధులు తవ్వకం కోసం ఒకే కుటుంబంలో నలుగురిని హతమార్చిన సంఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు నాగర్ కర్నూల్ జిల్లా గన్యాకుల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కుమారుడి కి బ్యాంకులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి లక్ష విలువైన ప్లాటును తనపై రాయించుకున్నాడు ఉద్యోగం ఇప్పించలేదని బాధితుడు గొడవ చేయడంతో అతడిని హతమార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి ఈ కేసులో ప్రధాన నిందితుగా ఉన్నాడు అనంతరం జిల్లాలో అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటనలో హైదరాబాదుకు చెందిన ఒక వ్యక్తికి మిస్సింగ్ కేసులోనూ సదరు తాంత్రికుడి హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం నిందితుడు సత్యం ,యాదవ్‌ను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన మామిళ్ళపల్లి పవన్, సాయిబాబులు మండల కేంద్రంలోని హనుమాన్ మాలాధారణ స్వాములకు సోమవారం బిక్ష(అన్న ప్రసాదాలను) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్షా అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ మాలాధారణ స్వాములకు బిక్షను (అన్న ప్రసాదాలను) ఏర్పాటు చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం వలన మాకు, మా కుటుంబానికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలనకు పాటుపడుదాం: ఎమ్మెల్యే



నవతెలంగాణ - బిజినేపల్లి

తన మన అనే తారతమ్య భేదం లేకుండా ప్రజా సంక్షేమ పాలనకు కలం కట్టుగా పాటుపడుదామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేసి సోమవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల అవినీతి, అక్రమార్కుల పాలనకు ముగింపు పలికి నూతన శకానికి నాంది పలికిన నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తూం హరిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు హబీబ్, కూచకుళ్ల సుహాసన్ రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, మలిశెట్టి వెంకటస్వామి, కొడిదల రాము, అమృత్ రెడ్డి, అవంతి, మండల అధ్యక్షుడు మిద్దె రాములు, చికొండ్ర రాములు, జయకృష్ణ, నసీర్, డాక్టర్ తిరుమల్, రామచందర్, ముద్దం మధు, వెంకటేష్ గౌడ్, పాష, కత్తి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ఎస్పీ ప్రజావాణిలో 10 ఫిర్యాదులు



నవ తెలంగాణ- కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు భూతగాదా గురించి ఫిర్యాదు -04.తగు చర్యల గురించి -04.భార్య భర్తల గొడువలు-02. ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో తిమ్మాజిపేట విద్యార్థిని ప్రతిభ



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మానుకొండలో 67వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో అండర్ -14 విభాగంలో తిమ్మాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని క్రీడలలో ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి తెలిపారు. అండర్ 14 లో డిస్కస్ త్రో క్రీడలో పాఠశాలలో తొమ్మిదోవ తరగతి చదువుతున్న ఎం సరిత రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయిలో 3వ స్థానంలో నిలిచి బహుమతులు గెలుచుకోవడం పట్ల పాఠశాల అధ్యాపకులు బృందం విద్యార్థి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు.

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ - కందనూలు

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా సవరణ-2 024లో భాగంగా జిల్లాల్లో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా ఆయా జిల్లాలలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు



తీసుకోవాలన్నారు. ఇందుకుగాను ఫారం 6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. సవరణలు, మార్పుల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మరణించిన వారి వివరాలు తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పులు,వివాదాలతో కూడిన సమస్యాత్మక కేంద్రాల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు.ఓటరు జాబితా రూపొందించడంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకోవాలని, 1500 మంది ఓటర్ల సంఖ్య దాటినచోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనల నివేదిక అందించాలని తెలిపారు. నాగర్ కర్నూల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, ఆర్డీఓలు వెంకట్ రెడ్డి, గోపిరామ్,కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

ప్రజలకు అండగా ఉంటాలి :ఎమ్మెల్యే

తిమ్మాజిపేట : నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. నగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణం చేశాక మొదటిసారిగా నాగర్ కర్నూల్ పట్టణానికి వస్తున్న తరుణంలో నాగర్కర్నూల్ జిల్లా సరిహద్దు తిమ్మాజిపేట మండలం మరికల్ గ్రామంలో వద్ద ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మరికల్ గ్రామపంచాయతీ స్వాగతం బోర్డు దగ్గరనుంచి ప్రత్యేక వాహనంలో మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ప్రధాన రహదారి సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.



మరికల్ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ భారీ కాన్వాయ్ తో తిమ్మాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిమ్మాజిపేట నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గుమ్మకొండ గ్రామంలో ముసలి దామోదర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి లు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను కడుపులో పెట్టుకొని గెలిపించిన నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఉండవచ్చు అని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య తెలిపారు. తాను ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని తాను మీ సేవకుడిగా ఉంటానని భరోసా ఇచ్చారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు పిసిసి సభ్యుడు మల్లయ్య గౌడ్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దాసం బాలరాజ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ ఉస్మాన్ లక్ష్మీనారాయణ లింగం మాధవులు అబ్దుల్ రవుఫ్ గిరిజాశంకర్ భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నర్సింలు యాదవ్ జగన్ లక్ష్మయ్య దేవస్వామి వరుణ్ కుమార్ ముబారక్ అశోక్ రెడ్డి దామోదర్ రెడ్డి కొత్త వెంకటయ్య తిరుపతయ్య జంగిరెడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాల అమలులో అధికారులదే కీలక పాత్ర : ఎమ్మెల్యే

నవతెలంగాణ -కల్వకుర్తి

అధికారం ఉందని ఎగిరెగిరి పడితే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. కల్వకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మనోహర అధ్యక్షతన సోమ వారం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో జరిగిన వివిధ అభివృద్ధి పథకాలను ఆయన సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, కొంతమంది అధికారం ఉందని అహంకారంతో ఎగిరెగిరి పడి ఇతరులను



ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఉన్నాయని ఆయన అన్నారు. పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు అధికార పార్టీ నాయకులు చెప్పినట్లుగా పనిచేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజలు కట్టిన పనులతోనే వేతనాలు తీసుకుంటున్నారని అలాంటి పరిస్థితుల్లో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఈ ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. అధికారులు ప్రజల కోసం పనిచేయాలి తప్ప నాయకుల కోసం కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. అందరి భాగస్వామ్యంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి భరత్ ప్రసాద్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలి

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పేరుతో రవానురంగ కార్మికులు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పొదీల రామయ్య అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై 50 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి యొక్క సంక్షేమాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితబస్సు ప్రయాణం



పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ఆయన అన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామాయ మార్గాలు చూపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల రూపాయలు ఫైనాన్స్ లు తీసుకొచ్చి వివిధ రకాల వాహనాలు తీసుకొచ్చిన కార్మికులు రోడ్డుపాల య్యారని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12000 రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా కార్మికుల పొట్ట గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ఆయన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో రంగాల యూనియన్ నాయకులు శివ వేణుగోపాల్ కృష్ణ వేణుగోపాల్ రాఘవేంద్ర పరమేష్ వెంకటేష్ బాలస్వామి కృష్ణయ్య కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

'జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి '

నవతెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా11,567 గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తుమ్మ మహేష్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల నుంచి పనిచేస్తున్న జీతాలు చెల్లించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారన్నారు గత ప్రభుత్వం అసమర్థత కారణంగా పెండింగ్లో ఉన్న వేతనాలు ఈ ప్రభుత్వమైనా వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అందరికీ ప్రతి నెల 5వ తేదీన వేతనాలు చెల్లించే ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తుందని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలను అందంగా పరిశుభ్రంగా ఉంచే గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించమంటే అటు సర్పంచులు ఇటు అధికారులు కానీ కార్మికులను కార్మికులుగా చూడకుండా వారిని బానిసలుగా చూస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీని మూలంగా కార్మికుల యొక్క ఆర్థిక పరిస్థితి కడు దయనీయంగా తయారయిందని వారు అన్నారు



ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

నిత్య అన్నదానానికి పెరుగుతున్న ఆదరణ



నవతెలంగాణ - అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ధారంగా పేరు గాంచిన మండల పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వర క్షేత్రంలో నిర్వహి స్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తుల, పర్యాటకుల ఆదరణ పెరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసరావు లు తెలిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని ప్రత్యేకంగా ప్రత్యేక పూజలు, మహిళలు దీపా రాధనలు చేస్తున్నారు. ప్రతిరోజు వెయ్యికి పైగా భక్తులు పర్యటకులు నిత్యాన్న దాన చేస్తున్నారు. కార్తీక మాసం చివరి రోజు సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ నరసింహా గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.



జూపల్లి కృష్ణారావు పేరు మీద కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- కోడేరు.

తెలంగాణ ఉద్యమ నాయకుడు కొల్లాపూర్ మంత్రి జూపల్లి కృష్ణారావు పేరు మీద వారికి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా పోడేండ్ల సురేష్ ఆధ్వర్యంలో కోడేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె శాంతయ్య ,ఆది కురుమయ్య మేస్త్రి, దూరెడ్డి సురేందర్ రెడ్డి, దూ రెడ్డి రవీందర్ రెడ్డి, పోడేండ్ల నాగశేషయ్య, చలపతి రావు, సొప్పరి పెద్ద బాలఫీరు ,చామంతి రాజు,పుట్ట రాము, ఆది శరత్ బాబు,మిద్దె నాగేష్,ఆదిరాజు,సాయిరాం రెడ్డి ఆది అర్జునయ్య, మిద్దె రామకృష్ణయ్య హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

అభిమానం చాటుకున్న ఉపసర్పంచ్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ అసెంబ్లీ ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే గెలవాలని, తన గ్రామంలో భారీ మెజార్టీ వస్తే ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో కుటుంబ సమేతంగా వచ్చి వ్రతం చేస్తానని మొక్కుకున్నాడు. జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవిని పొంది, గ్రామంలో మెజార్టీ వచ్చినందుకు మేకల మల్లేష్ కుటుంబ సభ్యులతో సోమవారం ఉమా మహేశ్వర పుణ్య క్షేత్రానికి వెళ్లి వ్రతం చేసి మొక్కులు చెల్లించుకొని,అభిమానాన్ని చాటారు. తనకు సహకరించిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, వెన్న చర్ల సర్పంచ్ రాధ బాల స్వామిలకు ఎల్లవేళలా భగవంతుడు వెన్నంటూ ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజా సంక్షేమానికి పాటుపడతా: ఎమ్మెల్యే

నవతెలంగాణ -బల్మూరు



అచ్చంపేట నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి పాటు పడతానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జినుకుంటా మైసమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వపరంగా పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుకుంటానని సమస్యలు ఏమైనా ఉంటే ప్రత్యేకమైన చొరవచూపి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా ప్రజా సంక్షేమ పాలనకు పాటుపడదామని అందుకు మనమందరము కలిసి కృషి చేద్దామని ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి , మైలారం సర్పంచ్ శ్రీనివాసులు ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

నేడు మెగా రక్తధాన శిబిరం ఏర్పాటు

నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కూచుకుల్ల దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో దాతలు తరలివచ్చి రక్త ధానంలో పాల్గొని ప్రాణధాతలు కావాలని అందుకు ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టి యువసేన నాయకుడు తీగల సునీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు

ఎమ్మెల్యే వంశీకృష్ణ గెలుపు కోసం కృషి

నవతెలంగాణ- అచ్చంపేట



నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా డాక్టర్ స్థానిక వంశీకృష్ణ గెలుపు కోసం స్థానిక రాజ్యాధికార పోరాట సమితి తీవ్రంగా కృషి చేసిందని స్థానిక రాజ్యాధికార పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోలే రవికుమార్ తెలిపారు సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్థానిక దళిత నాయకత్వం, స్థానిక దళితులకే ఎమ్మెల్యే టికెట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించి రాజ్యాధికారం పొందే విధంగా కృషి చేయాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులకు వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు స్థానికేతరులకు (వలస వాదులకు) ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే అలాంటి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరిక జారీ చేశామన్నారు. ఆ దిశగా స్థానిక రాజ్యాధికార పోరాట సమితి పోరాడుతుందన్నారు. అధ్యక్షులు పోలే రవికుమార్ రాజకీయ చాణిక్యం ప్రదర్శించి, పార్టీలలో టికెట్లు రాని పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులందరూ కాంగ్రెస్ గూటికి చేరే విధంగా వ్యూహరచన చేసి కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లె పల్లెలో పర్యటించి దళితులను చైతన్యం చేశామని, నియోజకవర్గంలో ఉండే దళిత ,ప్రజా సంఘాల, కుల సంఘాల, మేధావులను, యువకులను , విద్యార్థి సంఘాలను, నియోజకవర్గంలోని ప్రజలందరినీ ఐక్యం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ప్రచారం చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా స్థానిక నాయకత్వాన్ని బలపరచుదాం - స్థానిక నాయకత్వాన్ని ఎన్నుకుందాం" అనే నినాదంతో ఎన్నికల ప్రచారం చేసి సఫలీకృతం కావడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్



జోగులాంబగద్వాల : ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 45 ఫిర్యాదులు సమర్పి ంచారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై 30, ఆసరా పెన్షన్లు 3, ఇరిగేషన్ 3 , విద్యా 3 ,వైద్య శాఖ లకు సంబం ధించి, తదితర సమస్యలకు సంబంధించి 6 దరఖాస్తులు వచ్చాయని తెలి పారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. సంబందిత మండల తహ సీల్దార్లతో మాట్లాడి ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సంస్తలు) అపుర్వ్ చౌహాన్ , రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు , ఎస్ డీసీ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి

- అదనపు ఎస్పీ రవి



జోగులాంబ గద్వాల : పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి చట్ట ప్రకారం పరిష్క రించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎస్. రవి పోలీస్ అధికారులను ఆదే శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల ఫిర్యా దులను క్షుణ్ణంగా పరిశీలించినజిల్లా అదనపు ఎస్పీవారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ తగా దాలు, చీ టింగ్ పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యా దులపై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

జిల్లా గ్రంథాలయ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని కే ఎల్ ఐ క్యాంపు సమీపంలో జిల్లా గ్రంథాలయ నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. త్వరగా గ్రంథాలయం నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు, పాఠకులకు, ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలతో ఆధుని కరమైన రంగులతో నిర్మాణం చేసి త్వరగా అందుబాటులో తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ , వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు శ్రీను, నరహరి గౌడు కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు , ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు ,కోటేష్ , నాగులు యాదవ్, కురుమన్న, రిజ్వాన్ బంగి సుదర్శన్ , గంజి పేట రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

మూడేళ్ల బాలికపై పిచ్చికుక్క దాడి..

- బాలికకు తీవ్ర గాయాలు



మల్దకల్ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల మసీదు సమీపాన తిరుగుతున్న పిచ్చికుక్క ఈరోజు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మూడేళ్ల బాలికపై విచక్షణ రహితంగా గాయపర్చింది . బాలికకు తీవ్ర గాయాలు కాగా గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొత్తం తొమ్మిది మందిని కరిచినట్లు సమాచారం. మసీదు ఏరియా ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ యాకోబ్ సూచించారు . మసీదు సమీపంలో ఉన్న ముస్లిం మౌలానా మజీద్ కూతురుకి కుక్క కాటుకు చాలా విషయంగా ఉందంటూ సర్పంచ్ కోసం సమాచారం ఇవ్వడంతో ఆ ప్రాంతంలో చిన్నపిల్లలు తిరగడం జాగ్రత్తగా చూసు కోవాలని సూచించారు. సర్పంచ్ యాకోబు ఈ ఘటనకు సంబంధించి తగు చర్యలు కూడా తీసుకుంటున్నామని తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని వాసవీ అన్నదాన సత్రంలో కామినేని హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వివేకానంద యూత్ సొసైటీ అధ్యక్షుడు సంజీవ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్, గుండెకు సంబంధించిన సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకా శాన్ని అలంపూర్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు ఆటవస్తువుల అందజేత



గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలోని ఎంపీపీఎస్ బల్గేర పాఠ శాలలో ఎం.వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి పిల్లలకు స్పోర్ట్స్ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్గేర సర్పంచ్ హనుమంతు నాయుడు పాల్గొని విద్యార్థు లకు స్పోర్ట్స్ మెటీ రియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యుడు రంగన్న సీ ఆర్ పీ ఎఫ్ కన్వీనర్ బాసు బొజ్జయి నా యుడు ప్రధాన సలహాదారులు బాసు గోపాల్, సలహాదారులు. వీరేష్, సభ్యులు విద్యా వలంటీర్ చిరంజీవి, బల్గేర రామకృష్ణ, జోగులాంబ టీవీ డైరెక్టర్ తిమ్మప్ప, నాగరాజు, వేమారెడ్డి, క్లాసిక్ టైలర్ జయన్న, వీర టైలర్ వీరన్న, ఎంబీ ఫౌండేషన్ సభ్యులు బసు నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో.. బీసీ బాలికల వసతి గృహం

- అసౌకర్యాల మధ్య విద్యార్థినులు
- పట్టించుకోని అధికారులు




ఉండవల్లి : పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం హాస్టల్స్‌ను ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. మానవపాడు మండల కేంద్రం లోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం శిథిల వ్యవస్థకు చేరింది. దీనికి తోడు భవనాలు, వసతులు లేక విద్యార్థులు అనునిత్యం ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బం దులు ఎదుర్కొంటూ చదువుకునే దుస్థితి నెలకొంది. బాలిక హాస్టల్‌లో వస తులు అం తంత మా త్రమే.. అసౌకర్యాల మధ్యనే విద్యార్థులు విద్యాబోధనలో కొనసాగిస్తున్నారు. 2 005 సంవత్సరంలో భవన నిర్మాణం పూర్తయిన ప్పటినుంచి ఇప్పటివరకు పలు మార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ గోడలకు నెర్రెలు ఏర్పడి ప్రమాదకరంగా మా రుతోంది. హాస్టల్లో దాదాపు గతంలో 200 మంది పైగా మంది విద్యార్థులు విద్యా బ్యాసం కొనసాగించేవారు. భవనమ శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఆసక్తి చూపని పరిస్థితి ఏర్పడింది. నేడు దాదాపు150 మంది లోపు విద్యార్థులే హాస్టల్లో ఉంటున్నారు. నేలపైనే పడుకునే పరిస్థితి ఉన్నది. ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో నేటికీ హాస్టల్ దుస్థితి మారని పరిస్థితి ఏర్పడింది. భవనంలో మొత్తం నాలుగు గదులు వంటగది ఆఫీస్ గది ఉన్న వసతులు లేకపోవడంతో మరుగుదొడ్లు , మూత్ర శాలలు సరైనవిధంగా లేకపోవడంతో పాటు అపరిశుభ్రతతో నిత్యం దర్శన మిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడంతో. హాస్టల్ దుస్థితి దుర్భరంగా మారింది. విద్యార్థుల పలు అనారోగ్యాల బారిన పడుతూ పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ కాలం వెల్లదీస్తున్న పరిస్థితి. అపరిశుభ్రతతో మరుగుదొడ్లు. బీసీ బాలికల హాస్టల్ లో 150 మంది విద్యార్థులకు గాను పది బాత్రూం కూడా సరే లేకపోవడంతో విద్యార్థిను లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. నీటి వసతుల్లో పరిశుభ్రత లోపించింది. రాత్రి వేళలో పందులు సంచరించే పరిస్థితి ఏర్పడింది. బాత్రూంలో పరిశుభ్రత చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేకంగా పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

బట్టలు ఉతుక్కోవడానికి ఇబ్బంది..

హాస్టల్లో దుస్థితి దుర్భరంగా ఉన్న వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇంటి దగ్గర్నే బట్టలు ఉతుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. స్నానాలు చేసుకోవడానికి గదులు లేకపోవడంతో బాత్రూం లోనే స్నానాలు చేసే పరిస్థితి ఏర్పడింది. నీళ్ల సౌకర్యాలు లేక ఫ్లోరైడ్ నీళ్లతోనే ఉప్పు నీళ్ల ద్వారానే స్నానాలు చేసి అనారోగ్యాల పాలయ్యే పరిస్థితి. హాస్టల్లో ఉండే విద్యార్థులకు గదుల సమస్య బాత్రూం, మరుగుదొడ్ల సమస్యలు వేధిస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మధ్యకాలంలో పనులు జరిగిన పనుల్లో నాణ్యత పాటించ కపోవడంతో మూన్నాళ్ల ముచ్చటగా మారింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.







ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ధన్వాడ : తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి మక్తల్ నియో జకవర్గం బరిలో నిలిచి నియోజకవర్గ ప్రజల ఆశీస్సు లతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వాకిటి శ్రీహరికి అభినందనలు వెలువెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని తన నివాసంలో మల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలి సి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ముదిరాజ్ సేవా సమితి యువత అధ్యక్షులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ కే.శంకర్ పి.శ్రీను ఎల్. నరసింహ, నగేష్ , కిరణ్ , నరసింహ, రవి , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మార్చి నాటికీ..అందుబాటులోకి ఆసుపత్రి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై కాంట్రాక్టర్ తో ఎమ్మెల్యే గారు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో రూ. 39 కోట్ల తో గద్వాల ప్రాంతంలో 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఆసుపత్రి పనులు దాదాపు 90శాతం పూర్తి కావడం జరిగిందని, మిగతా పనులను ఇటీవల ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా సహకారంతో వచ్చే ఏడాది మార్చి వరకు పూర్తి చేసి గద్వాల ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. గద్వాల నియో జక వర్గం ప్రజల ఆశీర్వాదంతో నన్ను మరొక్కసారి ఆశీర్వదించినందుకు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. గద్వాల నియోజకవర్గాన్ని అన్ని రం గాలలో అభివృద్ధి చెందే విధంగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ దౌలు, నరహరి శ్రీనివా సులు నాగిరెడ్డి, శ్రీను, నరహరి గౌడు, కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు , ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, కోటేష్, నాగులు యాదవ్, సతీష్, రిజ్వాన్, కురుమన్న, బంగి సుదర్శన్, మోబీన్, గంజి పేట రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల స్థాయి సమావేశం సోమవారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మా ట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తనకు మద్దతు తెలిపిన ప్రతి కార్యకర్తకు, గద్వాల నియో జకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో గెలుపో టములు సహ జమని, వీటిని దిగమింగుకొని ఈ ప్రాంత విద్య, వైద్యం,అభివృద్ధి, సంక్షేమం, పేద వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. అతి త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగబో తున్నందున గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేయుటకు సిద్ధపడాలని, మీ అందరి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేస్తాడని, అందుకు నేను సైతం చివరి వరకు మీ వెంట నడుస్తానని ఈ సందర్భంగా కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మొదటి నుంచి ఈ ప్రాంతంలో ప్రజల తరఫున ప్రశ్నించే గొం తుకగా నిలబడ్డామని, ప్రజల మద్దతుకు ,విశ్వాసం ఇంకా బలంగా పొందుటకై రాజీ లేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనేక రకాలుగా కొంత మంది అవగాహన రాహి త్యంతో అవాక్కులు ..చివా క్కులు పేలుస్తుంటారని వాటిని పట్టించుకోనవసరం లేదని అన్నారు. ఈ కార్యక్ర మంలో కన్వీనర్ బుచ్చి బాబు, కార్యదర్శి లవన్న, అ లంపూర్ సమన్వయకర్త నాగేష్ యాదవ్, కవి అవని శ్రీ, మండలాల అధ్య క్షులు విష్ణు, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, మండలాల ఉపాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, గ్రామకమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో .. చిన్నారుల సంఖ్య పెంచాలి

- సూపర్‌వైజర్ గీత



ఊట్కూర్ : అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచాలని ఐడీసీఎస్ సూపర్‌వైజర్ గీత సూచించారు. సోమవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలోని మూడవ సెంటర్‌ను సూపర్‌వైజర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రిజిస్టర్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సూపర్‌వైజర్ సెంటర్లను నిర్వహించాలని అంగాన్‌వాడీ కేంద్రం టీచర్‌కు సూచించారు. సెంటర్ లోని పిల్లల సంఖ్యను ఆమె ఆరాతీశారు.

కార్తీక పూజలు



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన తట్టే లక్ష్మన్న శాస్త్రి వారింట్లో కార్తిక మాసం ఆఖరి సోమవారంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల గ్రామంలోని శివ స్వాములకు వారింట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. అంతకుముందు గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలోని ఉదయం వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం నిర్వహించారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు

పెద్దకొత్తపల్లి : మండలంలోని చంద్రబండ తండా కు ఆర్టీసీ బస్సును సౌకర్యం కల్పించాలని జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సర్పంచ్ రామ్ లాల్ నాయక్ గ్రామస్తులు సోమవారం అచ్చంపేట డిపో మేనేజర్ మురళీ ప్రసాద్ రావును కలిసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. మారుమూల గ్రామం నల్లమల్ల ప్రాంతంలో ఉండడం వల్ల బస్సు సౌకర్యం లేనందున గ్రామస్తులు, విద్యార్థులు విద్య, వైద్య రంగాలకు దూరమవుతూన్నారని, వైద్యం చేయించుకోవడానికి మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లి గ్రామానికి రావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతి పత్రంలో రాసి వివరించగా అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి రెండు రోజులలో పాతయాపట్ల, కొత్తయాపట్ల, చంద్ర బండ తండా మరియు మారేడుమాన్ దీన్నే మీదుగా బసౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తమ సమస్యలకు వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పిస్తున్నందుకు అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి ప్రసాద్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంబడి హర్యానయక్, గోపాల్ నాయక్, కేతావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సకాలంలో పన్నులు వసూలు చేయాలి



- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీల పరిధిలో అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్‌లో నారాయణపేట, మక్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు మున్సిపాలిటీల పరిధిలో టాక్స్ రెంట్ కలెక్షన్లు ట్రేడ్ లైసెన్స్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఇంజనీరింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా అభివృద్ధికి అధికారులు సహకరించాలని నారాయణపేట ఎమ్మెల్యేచిట్టెం పర్ణికారెడ్డి కోరారు. సోమవారం ఎమ్మెల్యే డీసీసీ కార్యాలయం వద్ద జిల్లా అధికారులు హాజరై ఎమ్మె ల్యేకు పూల మొక్క అందజేసి శాలువాతో ఘ నంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తానని, అందరూ సిద్ధం చేసుకో వాలన్నారు. అప్పటివరకు శాంక్షన్ లిస్ట్ గ్రామాల వారీగా, నియో జకవర్గ వారీగా అందజే యాలన్నారు. మంజూరైన ప్రతి స్కీం జాబితా నడు స్తున్నది, పెండింగ్‌లో ఉన్నవి తెలుపాలన్నారు. అందరం సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధికి పాటు పడదామని జిల్లా అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సూచించారు.



ఎమ్మెల్యేను సన్మానించిన సీపీఐ(ఎం) నాయకులు

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో సోమవారం సీపీఐ(ఎం) నాయకులు సోమవారం నూతనంగా ఎన్నికైన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డిని శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో తొలి మహిళా ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు చాలా సంతోషమని శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చాలా వెనుకపడి ఉన్నాయని, వాటిని అమలు పరచాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామా నికి అవసరమైన పనులు చేద్దామని, ఎల్లవేళలా సీపీఐ(ఎం) పార్టీ నాయకుల అండ దండలు ఉండాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్, బలరాం జిల్లా నాయకులు జోషి, కాశప్ప, బోమన్నాడు బలరాం, బాలప్ప, శివకుమార్ , సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

కాల్ సెంటర్‌కి.. ఫోన్ చేసి సలహాలు తీసుకోవాలి

- మండల విద్యాధికారి వెంకటయ్య



ఊట్కూర్ : ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఎం ఆర్ ఎస్ లో హాజరు తీసుకోవాలని, రాని విద్యార్థుల హాజరుకు కాల్ సెంటర్ కి ఫోన్ చేసి సలహాలు తీసుకోవాలని మండల విద్యాధికారి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయూపీఎస్‌ను ఆయన సందర్శించారు. తంగతిలో విద్యార్థుల స్థాయిలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్య పుస్తకాలను, వర్క్ షీట్‌లను రెండింటిని సమర్థవంతంగా కొనసాగించాలని అన్నారు.వారాంతంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి సంతకాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తదితర అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి , ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయండి

- ఎంపీడీఓ రమేష్‌కుమార్



ఊట్కూర్ : నూతన నర్సరీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో రమేష్ కుమార్ అన్నారు సోమవారం మండలంలోని లక్ష్మీ పల్లి , ఎర్గట్ పల్లి గ్రామాలలోని నూతన నర్సరీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలన్నారు. ఏ రకం విత్తనాలు ఉన్నాయి, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నర్వ: మక్తల్ నూతన శాసన సభ్యులుగా ఎన్నికైన వాకిటి శ్రీహరి ని సోమవారం నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్లు టీపీసీసీ ఎలక్షన్ క్యాంపెనియర్ జాయింట్ కన్వీనర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు చేయడం కోసం ఆత్మబలి దానాలు చేసుకుంటున్న క్రమంలో తల్లి సోనియా గాంధీ వెంటనే తెలంగాణను ప్రకటించిన ఆ రుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. మక్తల్ నియోజకవర్గంలో నూతన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గెలుపుతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డి కృష్ణ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు శరన్,లక్ష్మణ్ గౌడ్,గౌరా రెడ్డి,జనార్ధన్,రామన్ గౌడ్, బేసం రవి కుమార్,అజిత్ సింహ రెడ్డి, నర్సింహ,పి రాజా రెడ్డి తో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సాగుకు సన్నద్ధం

- నారు మడులను సిద్ధం చేస్తున్న రైతులు
- బావులు, బోర్ల కింద సాగుకు ఏర్పాట్లు
- చెరువులలో పుష్కలంగా నీళ్లు
- ఉత్సాహం చూయిస్తున్న అన్నదాతలు

నర్వ : యాసంగి పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు.15 రోజుల నుంచి నారుమడుల కోసం పొలం దున్నుతున్నారు. వడ్లు నానాపెట్టి మండె పోస్తున్నారు. వానాకాలం సీజన్ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన పలువురు రైతులు యాసంగిలో సాగునీటి సమస్య ఏర్పడుతుందనే ఉద్దేశంతో ముందస్తుగా వరిపంటను సాగు చేస్తున్నారు. తక్కువ పంటకాలం 115 నుంచి 120 రోజుల వరకు పంట చేతికొచ్చే వరి వంగడాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సంగంబండ, భూత్పూర్ రిజర్వా యర్ల నుంచి నీటిని విడుదల చేసే అవ కాశం ఉండటంతో రైతులందరూ వరిపంటనే సాగు చేసేందుకు నార్లు పోస్తున్నారు. నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వ్యవసాయ బావులు, బోర్ల కింద ఆయకట్టు రైతులు ముంద స్తుగానే యాసంగి వరి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. చెరువులు, రిజర్వాయర్ల కాలువల కింద కూడా రైతులు నారుమడుల తయారీలో బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ మేరకు అన్ని గ్రామాల్లో నారు మ డులను తయారు చేయడంలో రైతులు నిమగ్నమయ్యారు.

దాదాపు వెయ్యి హెక్టార్లల్లో ..

బావులు, కాలువలు, బోర్ల వద్ద యాసంగి వరి నాట్లు వేయనున్నారు. కొందరు రైతులు వ్యవసాయ పొలాల్లో నారు మడులు తయారు చేస్తుండగా, మరికొందరు రైతులు ఇంటి వద్ద మండె లు కట్టి వడ్లు అలుకుతున్నారు. ఇదిలా ఉంటే.. చెరువులు, కాలువల కింద వరి కోతలు 90 శాతం కి పైగా పూర్తయ్యాయి. ప్రధానంగా అన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. నర్వ మండలానికి సంబం ధించిన గ్రామాలకు సంగంబండా, భూత్పూరు రిజర్వా యర్లతో పాటు గ్రామాల్లోని చెరువులలో నీరు పుష్కలంగా ఉన్నాయి. దీంతో రైతులు యాసంగి వరి నాట్లు వేసేందుకు ఆసక్తి చూయిస్తున్నారు.



వరి పంటకే ప్రాధాన్యం..

నర్వ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే యాసంగి సీజన్ వ్యవసాయ పనులను రైతులు ప్రారంభి ంచారు. వానాకాలంలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయినప్పటికీ పలువురు రైతులు యాసంగిలో వరి పంటనే సాగు చేసేందుకు మొగ్గు చూయిస్తున్నారు. వ్యవసాయ బావుల్లో ఉన్న నీటికి తోడుగా రిజర్వాయర్ల కాలువల ద్వారా వదిలే నీటి సరఫరాపై ఆశతో వరి సాగుకే ముందుకొస్తున్నారు. గతేడాది తో పోలిస్తే ఈ సారి అధికంగా సాగు చేసే అవకాశముంది. గతంలో యాస ంగిలో వరిపంటకు బదులుగా ఆరుతడి పంటలను రైతులు సాగు చేసేందుకు ప్రాధాన్యం ఇచ్చారు.అయితే ఈ యాసంగి సాగుకు కూడా సాగునీరు పుష్కలంగా ఉంది. అయితే కోతుల బెడద కారణంగా కొందరూ ఆరుతడి పంటలను సాగుచేయడం లేదని తెలుస్తోంది.







మహిళా సాధికారతకు కృషి చేయాలి

- జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డీఆర్డీఓ గోపాల్ నాయక్

నారాయణపేటటౌన్ : మహిళా సాధికారత సాధించేందుకు అధికారులంతా సమిష్టి గా కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డీఆర్డీఓ గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. కలెక్టర్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో కన్వర్జేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బేటి బచావో, బేటి పడావో నినాదంతో ప్రతి పాఠశాలలో బాలికల విద్య పెంచాలన్నారు. డ్రాప్ ఔట్ తగ్గించి ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించే విధంగా అన్ని శాఖల అధికా రులు చర్యలు తీసుకోవాలని, 15 ఏళ్ల లోపు వారికి స్కిల్ డెవలప్మెంట్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. మహిళా సాధికారత కోసం జిల్లా కేంద్రం (డీహెచ్‌ఈడబ్ల్యూ) జిల్లా జనాభా, భౌగోళిక ప్రాంతాన్ని బట్టి 8 మంది వ్యక్తులతో కూడిన ప్రత్యేక బృందాన్ని కలిగి ఉంటుందని, ఈ బృందంలో లింగ నిపుణుడు, అవగాహన కల్పించడం కన్వర్జెన్స్, ఆర్థిక అక్షరాస్యత , మహిళల ఆర్థిక సాధికారత కోసం నిపుణులు సేవలు అంది స్తారని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థా యిలో వివిధ పథకాలు/ కార్యక్రమాల



కింద ఫ్రంట్‌లైన్ కార్మికులతో కలిసి గ్రామ పంచాయతీ స్థాయిలో సేవలు అందించ బడతాయన్నారు. గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్య కర్తలు (ఆశాలు), అంగన్‌వాడీ కార్యకర్తలు , సహాయక నర్సు మిడ్ వైఫ్ (ఏఎన్ఎం) సాధారణ సేవా కేంద్రాలు, మహిళా స్వ యం సహాయక బృందాలు ,ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎం ఎం), ఎంజీఎన్ఆర్ఈజీఏ డిజిటల్ ఇండియా, సుకన్య సమృద్ధి యోజన, స్వచ్ఛ భారత్ అభియాన్, పోషణ్ 2.0, మిషన్ వాత్సల్య, సమర్థ ఉప పథకం యొక్క హెచ్ ఈ డబ్లు భాగాలలో భాగంగా శిక్షణ సామర్థ్య



ని ర్మాణ కార్యక్రమాలు కూడా చేపట్టబడతాయని ం తెలిపారు. అలాగే ప్రతి ప్రభుత్వ శాఖ వారి పనితీరును ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. షీ టీమ్‌లు రెగ్యులర్‌గా పని చేయాలని, రూరల్ డెవల ప్మెంట్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. మైనారిటీ వర్గాన్ని విద్యాపరంగా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. జిల్లాలో 243 మంది పిల్లలను ఓపెన్ స్కూల్లో చేర్పించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా చేరని వారుంటే చేర్పించాలన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. సోమవారం ప్రజావాణిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ సమస్యలపై బాధితుల వచ్చిన 7 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు. బాధితులు ప్రజావాణి ఫిర్యాదులను తీసుకొవచ్చే వాటిని పెండింగ్లో ఉంచరాదని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత గ్రామ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ లకు ఫోన్లో సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరం తరం పని చేస్తుందని అన్నారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

మహాలక్ష్మి పథకం పట్ల హర్షం

- ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు

ఊట్కూర్ : టీఎస్‌ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క ఆటో డ్రైవర్ల పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం అమలు చేశారు. దీనికి ప్రజల్లో భారీ స్పందన వస్తుంది. అయితే మరో పక్క ఆటో యజమాన్యం, డ్రైవర్లు పరిస్థితి అగమ్యగోచారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు కనీసం రూ.300లు రాని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మండలంలో దాదాపు 200 దాకా ఆటోలు ఉంటా యని అంచనా. మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో దాదాపు 18 ఆటోలు నిత్యం మక్తల్ , నారా యణ పేట ఆటోల ద్వారా ప్రయాణికులు వెళ్తుంటా రు. మరి కొంతమంది బస్సులకు వెళ్లేవారు ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని ఆటో డ్రైవర్లు, యజమానులు పేర్కొంటున్నారు. మండలంలోని చిన్నపొర్ల , పెద్దపొర్ల , కొల్లూర్ , మల్లేపల్లి , నాగిరెడ్డి పల్లి తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సులో లేవు గ్రామాల ప్రయాణికులు మక్తల్, నారాయణపేట్ కు ప్రైవేట్ వాహనాలు నడుస్తున్నాయి వాటిలో 50శాతం మంది ప్రయాణించేవారు ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళ ప్రయాణికులు గేట్లకు వచ్చి దిగి బస్సుకు వెళ్లిపోతున్నారని ప్రైవేట్ వాహన దారులు వాపోతున్నారు. గతంలో ఒక ఆటో రోజుకు రూ.300 నుంచి 400 రూపాయలు దక్కిదని ఆటో డ్రైవర్లు యజమానులు అంటున్నారు. ప్రస్తుతం దీనికి విరుద్ధంగా రూ.150 నుంచి 200లు వస్తున్నాయని అంటున్నారు. దీంతో కుటు ంబాలు గడవడం చాలా భారంగా మారు తున్నా యని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటో ఫైనాన్స్ నెంబర్ తీసుకు వచ్చిన వాటికి కిస్తులు కట్టుకోలేని పరిస్థితి దాపరించే పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.



ఆటోలకు గిరాకీ తగ్గింది..



ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పిం చడంతో ఆటోలకు గిరాకు తగ్గింది. దీంతో రోజుకు రూ. 200 రూపాయలు కూడా మిగలడం లేదు. కుటుంబ పోషణ భా రంగా మారే పరిస్థితి దాపురించింది.

– శంకరప్ప, ఆటోయజమాని, డ్రైవర్ , చిన్నపొర్ల

దాదాపు రూ.500లు సంపాధన ఉండేది..



ఆటో నడిపి నిత్యం రూ.300 నుంచి 500 రూపాయలు సంపాధన ఉండేది. ప్రస్తుతం గిరాకీ లేక ఇబ్బందికరంగా మారింది. గేట్ దగ్గర గంటల తరబడి ప్రయాణికుల కోసం కూర్చుని ఎదురుచూసే పరిస్థితి నెలకొంది.

– మహబూబ్ ఆటో డ్రైవర్, యజమాని, ఎడవెల్లి.

ఇంత తక్కువ కలెక్షన్ ఎప్పుడూ రాలేదు..



గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఆటో నడుపుతున్నా. ఎప్పుడు ఇంత తక్కువ ఆటో కలెక్షన్ రాలేదు. ఫైనాన్స్‌లో ఆటో తీసుకొని నడుపుతున్న. కిస్తులు కూడా చెల్లించలేని పరిస్థితులు దాపరించింది.

– శ్రీనివాస్ ,ఆటో డ్రైవర్, యజమాని, చిన్న పొర్ల గ్రామం.

ఎమ్మెల్యేకు సన్మానం



నారాయణపేటటౌన్ : నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డిని పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ స్టేట్, నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నారాయణపేట జిల్లాలో తొలి మహిళా శాసన సభ్యురాలిగా ఎన్నికైనందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి, యాదగిరి జనార్ధన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు యం.లక్ష్మారెడ్డి లు జిల్లాలోని విద్య వ్యవస్థలో ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం, ఉద్యోగ ఉపాధ్యాయులు కలిసిమెలిసి పని చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి దిశలో ప్రయనిస్తుందని, తప్పకుండా విద్యాభివృద్ధికి ఎల్లవేళల నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అధ్యక్షులు ఎం.రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం.జనార్దన్, దామరగిద్ద అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ధన్వాడ అధ్యక్షులు రవికుమార్, నారాయణపేట పట్టణ అధ్యక్షులు వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వరలక్ష్మి సంతోష్ కుమార్,అబ్దుల్ గఫ్ఫార్, శ్రీనివాస్, మహేష్ అధిక సంఖ్య లో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నర్వ : ఈ నెల 13న నర్వ మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కే జయరాములు అధ్యక్షతన నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి ఎంపీడీవో సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి : సీఆర్పీ

మరికల్ : బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని సీఆర్పీ శివకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కన్మనూర్ గ్రామంలో బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు. గ్రామంలోని ఇటుక బట్టీల దగ్గర పనిచేస్తున్నటువంటి ఒరిస్సాకు చెందిన వలస కార్మికుల వారి పిల్లలు వలస రావడంతో ఆ విద్యా ర్థులు చదువులో వెనకబడిపోతారు.. సీఆర్పీలు ఇటుక బట్టీలను సందర్శించి, ఆ విద్యార్థుల వివరాలు సేకరించి వారి కొరకు వర్క్ సైట్ స్కూల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా ఇటుక బట్టి యజమానులకు సూచించారు. అదేవిధంగా 6 నుంచి 14 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు అందరూ బడిలో చేర్పించాలని , వారి చదువుకి ఆటంకం కలిగించి, ఎవరైనా వారిని పనిలో పెట్టుకుంటే బాల కార్మికులుగా పరిగణించి వారిపై పై అధికారులు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు శివకుమార్, అరుణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.